8.3.1996 శుక్రవారం 12 పేజీలు సంపుటి:68 సంచిక:10 విడిప్రతి రూ. 2.00 లు Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

**ఖాళీ స్థలం అమ్మబడును**

నెల్లూరు దర్గామిట్ట సుజాతమ్మ కాలనీలో పడమర ఉత్తరం రోడ్ కలిగిన 62 అంకణములు ఖాళీ స్థలం, బావి, చుట్టూ ప్రహరీ గోడ కల్గినది అమ్మబడును.

వివరములకు ఫోన్ నెం. 29847

## తెలంగాణాలో తమ ఎమ్మెల్యేలను గెల్పించే షరతు పై పోలీసు చేతులకు సంకెళ్లు!

# నక్సలైట్లతో చంద్రబాబు ఒప్పందం?

పార్లమెంటు ఎన్నికల్లో తమ అభ్యర్థులకు మద్దతు తెల్పి, తెలంగాణా ప్రాంతంలో తమ గెలుపుకు సహకరించే ఒప్పందం పైన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు నక్సలైట్లకు విశృంఖల స్వేచ్ఛ ప్రసాదించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. గత రెండు వారాలుగా తెలంగాణా జిల్లాలలో విస్తృతమైన నక్సలైట్ల కార్య కలాపాలకు ఈ ఒప్పందమే కారణ మంటున్నారు.

ఇటీవల కొంత కాలంగా తెలంగాణాలో పీపుల్స్ వార్ గ్రూప్ కార్య కలాపాలు, కదలికలు విపరీతంగా పెరిగి పోయాయి. వారు గ్రామాలలో, పట్టణాలలో యధేచ్ఛగా సంచరిస్తున్నారు. వారి సభలు, సమావేశాలు నిర్విఘ్నంగా జరిగి పోతున్నాయి. నిషేధం తొలగింపు ద్వారా తమకు లభించిన అవకాశాన్ని పీపుల్స్ వార్ అగ్రనేతలు సద్వినియోగం చేసు కొంటున్నారు. కొత్త దళాలు ఏర్పడు తున్నాయి. వేల సంఖ్యలో గిరిజన యువకులను సమీకరించి ఆధునిక గెరిల్లా యుద్ధంలో వారికి శిక్షణ ఇచ్చి, సమగ్రమైన సైనిక దళాలుగా తీర్చి దిద్దుతున్నారు. ఈ సైన్యంలో మహిళా విభాగాలూ ఏర్పర్చడం విశేషం. రానున్న ఆరు నెలల్లో తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వం పై పూర్తి స్థాయి యుద్ధం ప్రకటించి, దీర్ఘ కాలం పోరాటం జరపడానికి అవసరమైన ఆయుధాలు, వనరులు సమ కూర్చుకుంటున్నారు.

పోలీసులకు ఈ కదలికలన్నీ స్పష్టంగా తెలుస్తు న్నప్పటికీ, చంద్రబాబు వారి చేతులకు సంకెళ్లు వేసారు. నక్సలైట్ల కోసం అన్వేషణ జరపరాదని, ఎన్‌కౌంటర్ సంఘటనలు ఒక్కటి జరిగినా సహించేది లేదని, నక్సలైట్లు ఎదురు పడినప్పటికి చూస్తూ వూరు కోవాలే తప్ప, వారిని ప్రతిఘటించి, కాల్పులకు పాల్పడడం వంటివి చేయరాదని చంద్రబాబు పోలీసు వున్నతాధి కార్లకు కఠినమైన ఆదేశాలు జారీ చేశారట. ప్రభుత్వాన్ని ఒప్పించి, పీపుల్స్ వార్ పై తిరిగి నిషేధం విధించేందుకు సన్నాహాలు చేయాలనే ఆలోచనలో వుండిన పోలీసులకు ఇది పెద్ద షాక్‌గా పరిణ మించింది.

> ఓట్ల కక్కుర్తితో ముఖ్యమంత్రి ఇచ్చిన స్వేచ్ఛ పీపుల్స్ వార్ గెరిల్లా సైన్యం తయారీకి వుపకరిస్తున్నది; ఎల్‌టిటిఇ తరహాలో ఆధునిక, బలవత్తర సైనిక దళాలు సిద్ధం చేసి, దీర్ఘకాలిక పోరుకు సిద్ధమౌతున్నారు!

కరీంనగర్ జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి పోలీసు స్టేషన్ పై అలనాటి అల్లూరు సీతారామ రాజ తరహాలో నక్సలైట్లు జరిపిన దాడి- చంద్రబాబుకు వారికి కుదిరిన ఒప్పందం ఫలితమే నంటున్నారు. ఈ దాడి పోలీసుల నిస్సహాయత్వాన్ని ప్రతిబిం బించింది. దాడి తర్వాత కూడా పోలీసులు గ్రామాల పై పడి, వేట జరపకుండా ప్రభుత్వం వారిని నిరోధించింది. ఇది వరకటి రోజుల్లో

కొరవ 10 పేజీలో

తల్లి కామాక్షి ఆశీర్వచనంతో పదిహేనేళ్ల పాటు నెల్లూరీయుల సుందర భవన నిర్మాణాలకు అతి తక్కువ ధరకు స్వచ్ఛమైన స్టీలు, సిమెంట్ అందజేసి మా వంతు కృషి చేశాం. ఇంక ముందు కూడా మీ సేవ చేయగలమని ఈ 16వ పుట్టిన రోజు నాడు సవినయంగా మనవి చేస్తున్నాం!

**సింహపురీయుల సేవలో పునీతులం!**
**ఆదరించిన వారందరికీ అభివందనం!!**

మార్చి 12 మాకు పుట్టిన రోజు

**కామాక్షి స్టీల్స్**

ఫోన్స్: 31389, 27687, 28142

**హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు**

జి.సి., జి.పి., బి.పి., తార్ స్టీల్స్, ఆంగిల్ అయిరన్, ఛానల్స్, ఫ్లాట్స్, రాడ్స్, రౌండ్స్ మొదలగునవి. భారీ కట్టడములు, ఫ్యాక్టరీలు, థియేటర్లకు సిమెంటు అందుబాటైన ధరకు సప్లయి చేయుట మా ప్రత్యేకత.

నెల్లూరు జిల్లా డంప్ స్టాకిస్టులు: కేశోరామ్, అజంతా సిమెంట్ (బిర్లా తయారీ)

## ప్లాటు ఉన్న వారు లేని వారు లక్షాధికారులే

## డ్రిప్ ఇరిగేషన్ ద్వారా టేకు చెట్లు అభివృద్ధి పథకం

నెలకు రూ.200/-

మొత్తం సంపద అంతా ప్రకృతిలోనే దాగి వుంది. ఆ సంపదను ఎవరి సామర్ధ్యాన్ని బట్టి వారు కైవసం చేసుకొంటున్నారు. మీరెందుకు వెనుక బడాలి? ఆ విస్తృత సంపదలో వాటా అందించే అవకాశం మీరు మాకు కల్పించండి.

60 నెలలు మాత్రమే

ప్రకృతి వర ప్రసాదితాలైన వృక్షములలో టేకు చెట్లు జీవన విధానంలో ఒక భాగంగా తన సేవలనందిస్తూ టేకు "వెర్బినేసి" కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం ఆకృతి, మహత్తరమైన నాణ్యత, విశిష్టత గల టేకు భూత, కూడా బహుళ ప్రయోజనకారి కాగలదని చెప్పక తప్పదు.

వేగంగా ముందుకు పోతున్న నాగరిక సమాజంలో మన అవసరాలకు సరిపడు టేకు లభించక ప్రక్క రాష్ట్రాల దీనిని బట్టి టేకు గిరాకి ఏమిటో అర్థం అవుతుంది. అంతటి పట్టాభిషేకం చేయ సంకల్పించింది, మా శ్రీ వేంకట

సహజంగా అడవుల్లో పెరిగే టేకు చెట్లు 25 - 30 సరైన విత్తనం దొరకదు. విత్తనశుద్ధి జరగదు. సరైన భూమి మాసాలు మాత్రమే వర్షపు నీరు లభిస్తుంది. ఇక్కడి మన విత్తనశుద్ధి జరుగుతుంది. సారవంతమైన భూమి, ప్రత్యేక సదుపాయము, అధునాతనమైన ఎరువులు అందిస్తాము పర్యవేక్షిస్తుంటారు. అందువలన (మంచి ఎత్తు, ఊహించని అడవులలో 25 సంవత్సరములు పెరిగే చెట్టు, మన పెరుగుతుంది.

మా సంస్థలో సామాన్య మానవులకు సైతం పద్ధతిని ప్రవేశ పెడుతున్నాము.

మా ఆధ్వర్యములో శ్రీవారి కాలని, నారాయణ యింద్ల ప్లాట్లు విక్రయం జరుగుతున్నది. కొందరు పై వారి సౌకర్యార్థము మరియు క్రొత్తగా చేరదలచిన వారికి అందు ముఖ్యమైనది టేకు చెట్ల పెంపకము.

ప్రపంచ వ్యాప్తముగా గృహ నిర్మాణములోను, ఒక ప్రత్యేక స్థానం గలదు. ఆర్థిక, వృక్ష శాస్త్రజ్ఞుల అంచనా గణనీయమైన విలువ రాగలదని తెలిసిన విషయమే. కావున, చెట్లు పెంపకము చేయనున్నాము. మా వద్ద నున్న



అతి విలువైనవిగా పేర్కొనబడినవి. నేడు మానవ ప్రపంచ వ్యాప్తంగా గిరాకి గల కలప టేకు ఒక్కటే. "టెక్టోనా గ్రాండిస్" మంచి రంగు ఆకర్షణీయమైన వర్తమాన కాలములలోనే కాక భవిష్యత్తు తరాల వారికి

టేకు యొక్క అవసరాలు ఎన్నో, ఎన్నెన్నో ప్రస్తుతం నుంచి విదేశాల నుంచి దిగుమతి చేసుకొంటున్నాము. విలువైన టేకు వృక్షాలకు మిమ్మల్ని మహారాజులుగా

రమణ టేకు ప్లాంటేషన్స్.

సంవత్సరాలు పెరుగుతుంది నిజమే. కాని అడవులలో అని గ్యారంటీ లేదు. అదిగాక సంవత్సరములో 3 - ప్లాంటేషన్స్‌లో మంచి విత్తనము ఎన్నుకో బడుతుంది. నీటి వసతులు, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నిరంతర నీటి మరియు అనేక మంది వృక్షశాస్త్ర నిపుణులు నిరంతరం లావుల్లో) మాను తయారై మంచి కలప లభిస్తుంది. కాలనీలలో 7 సంవత్సరములలో (84 నెలలు)

అందుబాటులో ఉండే విధముగా నూతనముగా వాయిదాల

వనం, పద్మావతి కాలని, వెంకటాద్రి నగర్ పేర్కొన్న స్థలములలో ప్లాట్లు కొన్ని యున్నారు. అట్టి గాను కొన్ని క్రొత్త పథకములు ప్రవేశ పెట్టుచున్నాము

యితర గృహోపకరణముల తయారిలోను టేకు కలపకు మేరకు రామన్న కాలములో యీ టేకు కలపకు మేము మాచే తయారగుచున్న యీ స్థలములలో టేకు సుశిక్షితులైన వ్యవసాయ రంగము, అటవీ శాఖలలో పని చేసి అనేకానుభవము గల శాస్త్రజ్ఞుల ద్వారా యీ పెంపకము చేపట్టబడును. వీరి అనుభవముతో మంచి నాణ్యమైన టేకు మొక్కలను ఎంపిక చేసి, అతి అధునాతనమైన డ్రిప్ యిరిగేషన్ విధానములో టేకు చెట్లు పెంచబడును. ఎక్కడో కాదు నెల్లూరు అంబాపురం దగ్గరనే.

## ఆకర్షణలు



బి. గంగాధర రెడ్డి
Ex కౌన్సిలర్
మేనేజింగ్ డైరక్టర్

- పథకములో గల ప్లాటు విస్తీర్ణము 33 1/3 అంకణములు అనగా (60 x 40) 2,400 చ.అ. విస్తీర్ణము అట్టి ఒక ప్లాటు ఒక యూనిట్‌గా వ్యవహరించ బడును.
- ఒక్కొక్క యూనిట్‌లో 35 (ముప్పది ఐదు) టేకు మొక్కలు నాట బడుతాయి.
- మా వద్ద యిది వరకే కొని యున్నవారు యీ పథకములో చేర వలయునన్న వారు నెలకు రూ. 200/- చొప్పున 60 (అరువది) నెలలు చెల్లించ వలయును.
- అట్లుగాక మా వద్ద ప్లాటు కొని అందులో యీ టేకును పెంచు కొనదలచిన వారు నెలకు రూ. 300/- (మూడు వందల రూపాయలు) చొప్పున 60 నెలలు చెల్లించ వలయును.
- ప్లాటు కొన్న వారికి 30 నెలల తరువాత వారి స్వంత ఖర్చుతో యీ ప్లాటును చట్ట బద్ధముగా రిజిష్టరు చేసి యివ్వబడును.
- ఈ పథకములో 60 నెలలు సక్రమముగా వాయిదాలు కట్టిన వారికి ఈ పథకము ముగిసిన తేది 24 నెలలు అనగా (రెండు సంవత్సరములు) మా స్వంత ఖర్చుతో యీ చెట్ల పెంపకము చేసి ఇవ్వబడును.
- ఇది వ్యవసాయం నుండి లభించు ఆదాయముగాన పన్ను రాయితీలు గలవు.
- ప్రతి నెల బంపర్ బహుమతులు ఇవ్వబడును. డ్రా ద్వారా తీయబడును.
- ప్రతి నెల 10 వ తేది లోపు పైకము చెల్లించిన వారు మాత్రమే డ్రాకు అర్హులు.
- డ్రాల వివరములు, మా ప్లాట్లలో జరిగిన నెలసరి అభివృద్ధి వివరములతో ప్రతి నెల పోస్టు ద్వారా సభ్యులకు తెలుపబడును.
- బంపరు డ్రాలో ప్రైజు వచ్చిన వారు కూడా ప్రతి నెల వాయిదా పైకము చెల్లించ వలెను. ఈ ప్రైజు మీకు ఒక బోనస్ మాత్రమే.
- ఈ పథకం విషయంలో ఏదేని చట్టబద్ధమైన సమస్యలు ఉత్పన్నమైనచో వాటి పరిష్కారములకు నెల్లూరు జిల్లా కోర్టు పరిధిలో పరిష్కరించబడును.

**మా టేకు ప్లాంటేషన్స్ స్కీములో చేరే వారందరు లక్షాధి కారులే ప్రతి ప్లాట్‌కు 84 నెలలు అయిన తరువాత లక్ష నుండి లక్షా యేభై వేలు ఆదాయం పొంద గలరు.**

# శ్రీ వేంకట రమణ టేక్ ప్లాంటేషన్స్

**16/339, శ్రీ వేంకటరమణ బిల్డింగ్స్, పొగతోట, నెల్లూరు. ఫోన్: 27654**

# రత్నం
## కోచింగ్ సెంటర్

14/46A, హరనాథపురం, నెల్లూరు - 524 003.
Ph: 25473, 23602, 25055. Fax: 0861-23602

# EAMCET - 96

ఇంజనీరింగ్ / మెడికల్
ప్రవేశ పరీక్ష - 96

**షార్ట్ టరమ్ బ్యాచ్**
**7.4.96 నుండి ప్రారంభం**

ఫీజు: హాస్టల్ మెస్ వసతితో రూ. 5000/-
డే స్కాలర్స్ రూ. 3000/-

రూ. 100/- లు డి.డి. లేదా ఎం.ఓ. పంపి సీటు రిజర్వు చేసుకోండి.

డైరక్టర్లు: కె. పద్మావతీరత్నం, కె. వేణుగోపాల్


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore